


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం






## వివాద రహిత భూములన్నిటిని సర్వే చేసి భూ ఆసాములకు పట్టాలు ఇస్తాము






భానుపురి/ నూతన్ కల్

రానున్న సంవత్సర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వివాదరహిత భూములన్నిటీని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి భూ ఆసాములకు పట్టాలు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం అయన సూర్యాపేట జిల్లా, నూతనకల్ మండల కేంద్రంలో నూతనకల్, మద్దిరాల మండలాలకు సంబంధించి దశాబ్దాల తరబడి పెండింగ్ లో ఉన్న 15 గ్రామాల లోని 1061 మంది రైతులకు 1044 ఎకరాలకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ సాగు చేసుకుంటున్న భూములకు ఏళ్ళ తరబడిగా పట్టాలు లేక రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, దాని ద్వారా వివాద రహిత భూములన్నింటికీ పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో తాతలనాటి నుండి వస్తున్న భూ సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం చేస్తున్నామన్నారు. భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రతి అంగుళం భూమిని అధికారులు సర్వే చేసి నిజమైన ఆసాములకు హక్కు పత్రాలు అందించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో మొదటి విడతన 70 గ్రామాలను ఎంపిక చేసుకొని సర్వే చేయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పలుచోట్ల రెవెన్యూ, దేవాదాయ, అసైన్డ్ భూములు కబ్జాకు గురవుతుండడం తమ దృష్టికి వచ్చిందని,వీటిని అరికట్టేందుకు తాము కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రానున్న సంవత్సరకాలంలో ప్రతి అంగుళాన్ని సర్వే చేస్తామని, వివాదారహిత భూముల న్నింటికీ పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తామని పునరుద్ఘాటించారు. పంచాయతీలేని భూములకు, భూములున్న ఆసాములు అందరికీ పట్టాలిస్తా మన్నారు. గత ప్రభుత్వం 8 లక్షల ఇరవై ఒక్క వేల కోట్ల అప్పును తమ ప్రభుత్వం పై మోపినప్పటికీ తల తాకట్టు పెట్టైనా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అపకూడదన్నదే తమ ఉద్దేశమని, సంక్షేమ కార్యక్రమాలు కుంటు పడకుండా తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే రైతులకు కూడా న్యాయం చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టాలు ఇవ్వలేదని, ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తున్నదని అన్నారు. గడచిన రెండున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో మహిళలకు 63 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని, రానున్న రెండున్నర ఏళ్లలో కూడా అంతే రుణాలు ఇస్తామని ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు, సన్నబియ్యం, రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఘనత తమదేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి



జనం బ్రహ్మ రథం పడుతున్నారని, హైద్రాబాద్ లో కోట్ల రూపాయల విలువచేసే భూములలో ఇందిరమ్మ టవర్స్ నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి నియోజక వర్గానికి మొదటి విడత,3500,రెండో విడత 2000 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, మూడవ ,నాలుగో విడతల్లో కూడా ఇస్తామని, ప్రతి నియోజక వర్గంలో అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల రైతుల సమస్యలకు పరిష్కారం పట్టాలు ఇవ్వడమని అన్నారు. భూమికి హక్కు ఉంటే రైతుకు ధైర్యం ఉంటుందని, రైతులకు రైతు భరోసా, రైతుబంధు, భీమా, ఇతర లబ్ధి చేకూరుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 5 లక్షల రూపాయలు ఇచ్చిన దాఖలాలు లేవని, రాష్ట్రవ్యాప్తంగా 36వేల కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లను నిర్మిస్తున్నామని, తుంగతుర్తి నియోజకవర్గానికి 100 కోట్ల రూపా యలతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, మరో 200 కోట్ల రూపాయల ప్రతిపా దనలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే సూర్యాపేట నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు డబుల్ రోడ్లను వేస్తామని తెలిపారు. ప్రజలకు సన్నబియ్యం, రైతు భరోసా, రైతుబంధు ఇస్తున్నా మని, ఇందిరమ్మ ఇండ్లను ఎట్టి పరిస్థి తులలో ఆపమని, గుడిసె ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి గుడిశెలేని తెలంగాణగా మారుస్తామని అన్నా రు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రజాపాలన అని,గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కానీ రైతుల సమస్యలు పట్టాల పంపిణీతో ఇప్పుడు పరిష్కారం అయ్యాయని, తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్సు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, ప్రజలు వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ పొలాలను సాగు చేసుకుంటున్న రైతులకు హక్కులు లేనందువల్ల ఎన్నో బాధలకు గురయ్యారని, అలాంటి 60 సంవత్సరాల సమస్య తీర్చినందుకు రెవెన్యూ మంత్రికి రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. పట్టాల పంపిణీతో రైతులు వారి భూములకు హక్కుదారులు అయ్యారని, గతంలో కేంద్రంలో ఉన్న తమ ప్రభుత్వం 25 లక్షల ఎకరాల భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత తమకే దక్కిందని, రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా హక్కు పత్రాలు ఇవ్వడం జరిగిందని, భూమి అనేది రైతుకు ఆత్మ గౌరవం అని ,భూమి హక్కు లేకుంటే గుర్తింపు ఉండదని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న రోడ్లను మంజూరు చేయాలని, తుంగతుర్తి నియోజకవర్గానికి అదనంగా ఇండ్లు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ దేశంలో సీలింగ్ చట్టం వచ్చిన తర్వాత కూడా అంతకుముందు ఉన్న వివిధ కారణాలవల్ల పట్టాలు రాని వారు రైతుబంధు, రైతు బీమా, రైతు భరోసా, రుణాలు, విత్తనాలు వంటివి రాక అనేక ఇబ్బందులు పడ్డారని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని వీటి పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, ఇందులో భాగంగా నూతనకల్ మద్దిరాల మండలాలలోని 15 గ్రామాలలో 3000 ఎకరాలకు పైగా భూములన్ని సర్వే చేసి పరిశీలించి రైతుల పొలాల వద్దకు వెళ్లి వారికి నోటీసులు ఇచ్చిన పిదప ముసాయిదా అర్హుల జాబితాను ప్రకటించడం జరిగిందని , సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వడం జరుగుతున్నదని ,ఈ రెండు మండలాలలో 1060 మంది రైతులకు 1044 ఎకరాలకు పట్టాల పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. వీటితోపాటు భూభారతి కింద రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు కూడా ఇస్తున్నామని, ఖాతాలు లేని వారికి కూడా కొత్తగా ఖాతాలు ఇస్తున్నట్టు వెల్లడించారు. రాష్ట్ర రెవెన్యూ,సిసి ఎల్ ఏ సెక్రటరీ లోకేష్ కుమార్, ల్యాండ్ సర్వీస్ సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ హరి సింగ్ ,ఆర్డీవోలు, తహసిల్దారులు, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభలో పదవులు పొందిన నాయకులకు సన్మానం


భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట ఆర్యవైశ్య నాయకులు కలకోట లక్ష్మయ్య ఆద్వర్యంలో ఇటీవల రాష్ట్ర కార్యవర్గంలో నూతనంగా పదవులు పొందిన పొలిటికల్ వైస్ చైర్మన్ వెంపటి సురేష్, ప్రచార సమితి వైస్ చైర్మన్ తప్పి గాంధీ, యువజన విభాగం ఉపాధ్యక్షులు వెంపటి శబరినాథ్, పొలిటికల్ కార్యదర్శి దేవరశెట్టి సత్యనారాయణలను శాలువాలతో సన్మానించారు. శనివారం సాయంత్రం బ్లూసి సెంటర్ లో జరిగిన కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలోని ఆర్యవైశు ్యలందరూ ఐకమత్యంగా కలిసిమెలిసి పని చేయాలని అన్నారు. సూర్యాపేటలో ఆర్యవైశ్యులు పలు వార్డుల్లో మెజార్టీ సంఖ్యలో ఉన్నప్పటికీ కౌన్సిలర్ లుగా విజయం సాధించ లేకపోతున్నారని, ఇందుకు కారణము సరైన ప్రణాళిక లేకపోవడం, ఐకమత్యం లేకపోవడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు కలకోట లక్ష్మయ్య, పోతుగంటి వెంకటే శ్వర్లు, వెంపటి పురుషోత్తం,



కుక్కడపు శ్రీనివాస్, చల్లా సత్యనారాయణ(కిరాణం), బూర్లే రామ్మూర్తి, గొడిశాల శంకర్, కొండా శ్రీనివాసరావు,బెలిదె శ్రీను (బంకు), శ్రీరంగం రాము, బ్రాహ్మణపల్లి సంతోష్, బెజగం ఫణి, కాసం రమేష్, పాలవరపు శ్రీశైలం, సోమ ఉపేందర్, తల్లాడ వెంకటేశ్వర్లు, కొత్త వెంకన్న, తేరటిపల్లి సతీష్, కందిబండ ఉమా మహేశ్వరరావు, గుండా రమేష్, ముకుందం, చల్లా సత్యనారాయణ, పబ్బతి వేణుమాధవ్, పబ్బతి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 3న వెలిదండ లో జరుగు కామ్రేడ్ కామల్ల నవీన్ సంతాప సభను జయప్రదం చేయండి




భానుపురి/సూర్యాపేట టౌన్.

భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కామళ్ళ నది ఈనెల 22న మృతి చెందారు ఆయన సంతాప సభను సెప్టెంబర్ మూడున వెల్లిదండ గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య తెలిపారు. గడ్డిపల్లి గ్రామంలో నవీన్ సంతాప సభను జయప్రదం చేయాలంటూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ కామళ్ళ నవీన్ చిన్న వయసులోనే విప్లవ రాజకీయాలను అలవర్చుకొని, ఈ దోపిడి వ్యవస్థ రద్దు కావాలని ఆకాంక్షించి, పీడిత, తాడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యంగా కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం ,వారి విముక్తి కోసం అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించారని ఆయన అన్నారు. గడ్డిపల్లి కేంద్రంగా తన కార్మిక పోరాటాలను కొనసాగించాడని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ సాధన పోరాటంలో గరిడేపల్లిలో అన్ని పార్టీలను కలుపుకొని పోరాటాలు నిర్వహించిన దానిలో ముఖ్యపాత్ర పోషించారని, ఆయన త్యాగం మరువలేనిదని ఆయన ఆశయాల సాధన కోసం పోరాడాలని కోరారు. ఆయన మృతి చెందటం పీడిత చాడీ దెబ్బతిన పోరాటాలకు తీరనిలోట ని ఆయనకు విప్లవ జోహార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయగిరి,ఐఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి వి. నరసింహారావు, దేశోజు మధు, జిల్లా కమిటీ సభ్యులు నరసింహారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు హుస్సేన్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీను,కొండలు, బత్తుల సైదులు, అంజయ్యా తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమం లో మహిళలము భాగస్వామ్యం అవుతాము

-పి ఓ డబ్ల్యు జిల్లా మహిళా శాఖ..సూర్యాపేట....




భానుపురి /సూర్యాపేట టౌన్

బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం 16వ రోజు దీక్షలో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుల్లెట్ ట్రైన్ వచ్చేంతవరకు పోరాటంలో క్రియాశీలకంగా మేము ముందుండి పోరాటంలో భాగస్వామ్యం అవుతామని ఈ దీక్ష నుంచి మహిళా సమాజానికి పిలుపునిచ్చారు. ఈ దీక్షలో పి ఓ డబ్ల్యు సభ్యులు కంచర్ల నరసమ్మ, గుణగంటి నీలమ్మ, అలుగుబెల్లి వాణిశ్రీ,, సామ ఉపేంద్ర, వెంకటమ్మ,ఎల్లమ్మ, సుప్రియ, జయసుధ లు పాల్గొన్నారు. దీక్ష కు మాజీ కౌన్సిలర్ ఆనంతుల మల్లేశ్వరి,బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఉద్యమానికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం..బుల్లెట్ రైలు దీక్ష లకు మద్దతు పలికిన పట్టణ ఆర్యవైశ్య సంఘం.జాతీయ రహదారి 65కు సమాంతరంగా బుల్లెట్ ట్రైన్ మరియు రైల్వే కారిడార్ సాధన కోసం రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 16 రోజుల ప్రగతిశీల మహిళా సంఘం జరుపుతున్న నిరాహార దీక్షలకు మద్దతుగా సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నాయకులు పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు కర్నాటి కిషన్, జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారులు మిట్టపల్లి రమేష్ లు మాట్లాడుతూ రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. సూర్యాపేటకు మొదట చేసిన అలైన్మెంట్ ప్రకారం బుల్లెట్ రైలు రావాల్సి ఉండగా ప్రాముఖ్యతనులేని కొండమల్లేపల్లి హాలియా సాగర్ మీదుగా మార్చడం జరిగిందని అన్నారు. మొదట ప్రకటించిన విధంగా బుల్లెట్ ట్రైన్ ను హైదరాబాద్ సూర్యాపేట అమరావతి మీదుగా చెన్నైకి నడపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య సంఘం ఉపాధ్యక్షులు గుండా శ్రీధర్, సోమ వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్, సోమ ప్రవీణ్, దోగుపర్తి ప్రవీణ్ ఆర్యవైశ్య సైన్యం తరపున కలకోట లక్ష్మయ్య గారి ఆధ్వర్యంలో తాప్సీ గాంధీ గారు ఉండా శ్రీధర్ చల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

# రీ సర్వే అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలి






భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడత చేపట్టిన రీ సర్వేకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి అక్టోబర్ చివరి నాటికి పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డిసెంబర్ లో రెండో విడత సర్వే చేపట్టేందుకు సంసిద్ధం కావాలని చెప్పారు. దశాబ్దాల తరబడి గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరిం చేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చి పారదర్శకంగా అమలు చేస్తున్నదని ,అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని కోరారు. భూములకు సంబంధించిన అంశాలన్ని ంటిని సానుకూల దృక్పథంతో ఆలోచించి పరిష్కరించినందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని, తద్వారా రెవెన్యూ వ్యవస్థ పై నమ్మకం పెరిగేలా చూడాలన్నారు. శనివారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే మరియు గృహ నిర్మాణ శాఖల సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మొదటి విడత సర్వే చేపట్టిన70 గ్రామాలలో సర్వేను పారదర్శకంగా నిర్వహించి గ్రామ సరిహద్దులు నిర్ధారించడం పై దృష్టి సారించాలని, కలెక్టర్లు, ఆదనపు కలెక్టర్లు ప్రత్యక్షంగా వీటిని పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని చెప్పారు. ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని నిర్ణయించిన తేదీ కంటే ముందే సర్వే పూర్తిచేసేలా చూడాలని ,భూముల సమస్యల పరిష్కారానికి ప్రజలు పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా చూడాలని కోరారు. అలాగే రెవెన్యూ, అటవీ భూములకు సంబంధించిన సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం పైన ఉందని, చట్టానికి లోబడి వాటిని కూడా పరిష్కరించేందుకు సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. సర్వే కోసం నియమించిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని, విధులకు రాని వారిని అవసరమైతే తొలగించి వారి లైసెన్సు క్యాన్సల్ చేయాలని మంత్రి సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లో భాగంగా మొదటి విడత మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లలో ఎల్ 1,ఎల్ 2,ఎల్ 3 సమస్యలను పరిష్కరించడంలో భాగంగా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండేలా సమస్యలను సరిచేసేలా పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. 15 రోజుల్లో ఎల్ 3 సమస్యలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్లను ఆదేశిం చారు. 2 వ విడత ఇలాంటి సమస్యలు రాకుండా ఇండ్ల మంజూరు సమయంలోనే ఇబ్బందులు రాకుండా శాసన సభ్యులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మంజూరు ఉత్తర్వులను ఆధారం చేసుకుని ఎక్కడైనా ఇందిరమ్మ ఇంటికి ఒక బిల్లు వచ్చి ఉండి తదుపరి బిల్లు రానట్లయితే సంబంధితులపై చర్య తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు పేదవాడికి అన్ని పన్నులు, రవాణా చార్జీలు కలుపుకొని 230 రూపాయలకే సిమెంట్ బస్తా ఇచ్చే విధంగా సిమెంట్ కంపెనీలతో మాట్లాడి నిర్ణయించడం జరిగిందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. గత ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్తిగా వివిధ దశల్లో ఉన్న వాటిని గుర్తించి 15 రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు . ఇందిరమ్మ మొదటి విడతలో చేపట్టిన అసంపూర్తిగా ఉన్నవి కూడా దసరా లోపు పూర్తి కావాలని, నల్గొండ పట్టణంలో ఇందిరమ్మ టవర్స్ కింద 500 గృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు దగ్గరలో ఇసుక ఎక్కడ దొరికితే అక్కడ నుండి ఇచ్చేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గతంలో ఇంటి పట్టాలకు భూములను గుర్తించి ఇంకా పంపిణీ చేయని వాటిని వెంటనే జాబితా రూపొందించి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహసిల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ల పనితీరులో తప్పనిసరిగా మార్పులు కనిపించాలని, ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు ఎక్కడ చేయకూడదని అన్నారు. భూములకు సంబంధించి 45 దరఖాస్తులు తన లాగిన్ లోనే ఎక్కువ రోజులు ఉంచుకోవడంపై యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు తహసిల్దార్ ను వివరణ కోరాలని మంత్రి ఆదేశించారు. రీ సర్వేకు సర్వేయర్ల సమస్య ఉన్న చోట అవసరమైతే పక్క మండలాల నుండి సర్దుబాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. సర్వే నిర్వహించిన రోజే ఆన్లైన్లో రికార్డులు అప్డేట్ చేయాలని చెప్పారు. సర్వే వల్ల రెవెన్యూ రికార్డుల పూర్తి ప్రక్షాళన కలుగుతుందని, దీనివల్ల 90 శాతం పైగానే సమస్యలు పరిష్కారం అవుతా యన్నారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఇల్లనేది ప్రతి పేదవాడికి ఎంతో ముఖ్యమని, మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో మిగిలిపో యిన, అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన ఇండ్లను దసరా లోపే పూర్తి చేసి లబ్ధిదారులకు ఇచ్చేలా అధికారులు చూడాలని కోరారు. ఎల్ 1, ఎల్ టు, ఎల్ త్రీ సమస్యలు పరిష్కరించాలని, నల్గొండ పట్టణంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి తో కోరారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి ద్వారా పేదవారికి సంబంధించిన నిజమైన భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన ఎల్ ,3 మస్యలు పరిష్కరించాలన్నారు. నకిరేకల్ కు మంజూరైన జిల్లా కోర్టు విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎల్ 3 సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలని కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ రిజిస్ట్రేషన్ కార్యాలయం , అలాగే అడవిదేవులపల్లి మండ లంలో తహసిల్దార్ కార్యాలయాల మంజూరు, మిర్యాల గూడ మున్సిపాలిటీ అయినందున మిర్యాలగూడ కు ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ శాలిగౌరారం మండలం మాదారం చెరువు శిఖం భూమి ఆక్రమణ, ఇంద్రమ్మ ఇండ్లకు ఇసుక సమస్యను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ సాదా బైనమాల సమస్యల పరిష్కా రంలో లింక్ డాక్యుమెంట్లు అడుగుతు న్నారని, అలాగే ఆర్ఓఎఫ్ ఆర్ సమస్యలను పరిష్కరించాలని, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి ముగ్గు పోసుకున్న వారికి ఇండ్లు ఇవ్వాలని కోరారు . మరో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లా డుతూ సాదా బైనామాల సమస్యలు పరిష్కారం కావడం లేదని, నక్ష మ్యాపులాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిం చాలని, ఇందిరమ్మ ఇండ్ల ఎల్ 3 సమస్యలను సరళికృతం చేయాలని కోరారు. నాగార్జునసాగర్ శాసనస భ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఆర్ అండ్ ఆర్ సమస్యలను పరిష్కరిం చాలని, అలాగే అటవీ ,అసైన్డ్ పట్టాల లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని, ఎల్ -3 సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశం ప్రారం భమైన వెంటనే రెవెన్యూ సిసిఎల్ఏ సెక్రటరీ లోకేష్ కుమార్, ల్యాండ్ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్ లు వారి వారి శాఖలకు సంబంధించిన అంశాలను వివరించారు. సమీక్షలో భాగంగా రెవెన్యూ శాఖ మంత్రి సూర్యాపేట ,యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాల నుండి కొంతమంది తహసిల్దారులతో రీసర్వేపై సమీక్షిస్తూ సర్వే జరుగుతున్న తీరు, సమస్యలు, ప్రజల నుండి వస్తున్న అభిప్రాయాలను అడిగి తెలుసుకు న్నారు. ఆర్డీవోలు, అదనపు కలెక్టర్లు జిల్లా కలెక్టర్లు తప్పనిస రిగా సర్వే జరుగుతున్న గ్రామసభలకు హాజరుకావాలని ఆదేశించారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, వారి జిల్లాలకు సంబంధించిన సమీక్షలో వారు తీసుకున్న చర్యలపై మంత్రులకు వివరించారు.ఉమ్మడి నల్గొం డ జిల్లా అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్ రిజిస్టర్లు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీలు, తహసిల్దారులు, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించే వరకు అండగా ఉంటా

భానుపురి/సూర్యాపేట టౌన్



సూర్యాపేట జిల్లా కేంద్రానికి బుల్లెట్ ట్రైన్, రైల్వే సౌకర్యం సాధన కోసం జరుగుతున్న ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని సూర్యాపేట పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీ మంచాల రంగయ్య ప్రకటిం చారు. శనివారం సాయంత్రం బుల్లెట్ ట్రైన్ సాధన సమితి నాయకత్వం మంచాల రంగయ్యను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధన కోసం జరుగుతున్న ఉద్యమం, భవిష్యత్ కార్యాచరణను వివరించింది. ఈ సందర్భంగా గతంలో సూర్యాపేట రైల్వే సౌకర్యం కోసం తాను చేసిన కృషిని రంగయ్య బృందానికి వివరించారు.సూర్యాపేట పట్టణ ంలో రైల్వే టికెట్ బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ గతంలో సుమారు 365 ప్రజాస ంఘాల నుంచి లేఖలు సేకరించడంతో పాటు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని వివిధ రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు, శాసన సభ్యుల నుంచి కూడా లేఖలు సేకరించినట్లు తెలిపారు. సూర్యాపేటకు రైల్వే సౌకర్యం కల్పిం చాల్సిన ఆవశ్యకతను వివరించేందుకు నాటి ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ను కలిసి సూర్యాపేట చరిత్ర, పట్టణ అవసరాలను వివరిం చినట్లు చెప్పారు. తన పోరాటం ఫలితంగా సూర్యాపేటలో రైల్వే టికెట్ బుకింగ్ కౌంటర్ ఏర్పాటు కావడం సంతోష కరమైన విషయమని, అయితే సూర్యాపేటకు పూర్తిస్థాయి రైలు సౌకర్యం కల్పించాలన్న తన చిరకాల వాంఛ ఇప్పటికీ నెరవేరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట పట్టణ అభివృద్ధి కోసం అనేక సందర్భాల్లో కేంద్ర, రాష్ట్ర మంత్రులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులను కలిసి పట్టణ సమస్యలను వివరించి నట్లు మంచాల రంగయ్య తెలిపారు.గత 15 రోజులు గా సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుల్లెట్ ట్రైన్ సాధన కోసం ఉద్యమం కొనసాగుతుండటం ఎంతో సంతో షంగా ఉందని, ఈ ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. త్వరలోనే దీక్షా శిబిరాన్ని సందర్శించి ప్రత్యక్షంగా ఉద్యమంలో భాగస్వామి అవుతానని తెలిపారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించే వరకు తన మద్దతు, సహకారం కొనసాగు తుందని స్పష్టం చేశారు.పోరాట చరిత్ర కలిగిన సూర్యాపేట ప్రజలు ఐక్యంగా ఉద్యమిస్తే సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ రావడం ఖాయమని మం చాల రంగయ్య ధీమా వ్యక్తం చేశారు. బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్న సాధన సమితి నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భేటీలో పాల్గొన్న నాయకులు మంచాల రంగయ్యను కలిసిన వారిలో బుల్లెట్ ట్రైన్ సాధన సమితి గౌరవ సలహాదారు రమణాచారి, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటే శ్వర్లు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం విఫలం


**-సూర్యాపేటలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఫీజుల బకాయి బిజెపి లడాయి**

భానుపురి /సూర్యాపేట టౌన్



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఫీజు బకాలను తక్షణమే విడుదల చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు అధ్యక్షతన ఫీజుల బకాయి బిజెపి లడాయి నిరసన దీక్ష ను బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ వద్ద శనివారం నిర్వహించారు. ఈ నిరసన దీక్ష కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, రంగరాజు రుక్మారావు, బొబ్బ భాగ్యరెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 40 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను సుమారు 15వేల కోట్ల రూపాయల పాత బకాయిలను చెల్లించడం లేదని ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులకు వేతనాలు చెల్లించలేక, అద్దెలు చెల్లించలేక, అనేక డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్,తదతర కళాశాలలు మూతపడే పరిస్థితులు దాపురించాయని, విద్యార్థులు చదువు పూర్తయిన తర్వాత సర్టిఫికెట్లు తీసుకోవడంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వం కాలేజీలకు బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థులు, కళాశాలల మధ్య ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తోందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పాత బకాయిలను తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ధ్వజమెత్తారు. విద్యార్థులు, యువత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుందని చెప్పారు.విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన దీక్షకు ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు సంఘీభావం ప్రకటించాయి.ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర నాయకులు పాదూరి కరుణ, తుక్కాని మన్మధ రెడ్డి, సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు బూర మల్సూర్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు పృధ్వి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ భరత్ నాయుడు, కిసాన్ మోర్చా అధ్యక్షులు కంచర్ల నరసింహ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నాగేంద్ర చారి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బొజ్జ పరశురాం, ఎస్టి మోర్చా అధ్యక్షుడు సక్రు నాయక్, జిల్లా నాయకులు చల్లమల్ల నరసింహ, పాండురంగాచారి, కందుల రమేష్, మంజుల, కోడి లింగయ్య,దాసరి వెంకన్న,బాలాజీ నాయక్, యాదగిరి, కిరణ్, మంజుల,రవి నాయక్, వివిధ మండలాల అధ్యక్షులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుత చండి అతి రుద్ర యాగం కు రండి





భానుపురి/వనపర్తి

ఈనెల 30 నుండి సెప్టెంబర్ 13 వరకు పెబ్బేరు రోడ్డు లోని పాల కేంద్రము ప్రక్కన శ్రీకృష్ణ కాలచక్రం ఆధ్వర్యంలో 92వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్న ందున నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అడిషనల్ కలెక్టర్ కేమ్యా నాయక్ అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ అడిషనల్ ఎస్పీ బాలాజీ నాయక్ ఆర్డిఓ సుబ్రహ్మణ్య ములకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పూరి సురేష్ శెట్టి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కలకొండ రమేష్ చంద్ర ,రాజుయాదవ్, కృష్ణ ఎలిశెట్టివెంకటేష్, కొండూరు ప్రవీణ్ కొండూరు నవీన్ తదితరులు ఉన్నారు.

